# గులాబి క్షల

ఈ వారం శృంగార కథ

— ఎన్డీ

విమానం త్వరలో బేగంపేట విమానాశ్రయంలో దిగబోతోందని అనౌన్స్‌మెంటు వినిపించింది. ఆనంద్ నడుముకు సేఫ్టీ బెల్టు బిగించుకుని విండోలోంచి బయటికి చూశాడు. అంతెత్తు నుంచి హైదరాబాదు నగరంలోని పెద్ద పెద్ద బిల్డింగులన్నీ చిన్న చిన్న బొమ్మరిళ్ళలా కనిపిస్తున్నాయి. ఆనంద్ మనసులో ఏవో జ్ఞాపకాలు కదలాడి కళ్ళు చెమర్చాయి.

ఈ హైదరాబాద్— తన గుండెలో ఎన్నో తీపి జ్ఞాపకాలు మిగిల్చిన హైదరాబాద్!

విమానం క్రమంగా నేలమీదికి దిగి రన్‌వే మీద పరిగెత్తనారంభించింది. ఆనంద్ వేగంగా స్పందించే గుండెతో హైదరాబాద్ గడ్డమీద కాలుమోపే క్షణం కోసం ఎదురుచూస్తున్నాడు. ఆ క్షణం రానేవచ్చింది. మనసులోని ఆతృత అతి ప్రయత్నం మీద మనసులోనే అణిచిపెట్టుకుంటూ హుందాగా విమానం దిగి వడివడిగా ముందుకు నడిచాడు. విమానంలోంచి బయటికి కాలుపెట్టిన క్షణం నుంచీ అతని కళ్ళు ఎవరి కోసమో వెతుకుతున్నాయి.

ముందుకు నడుస్తున్నవాడల్లా అప్రయత్నంగా ఆగిపోయాడు. ఎదురుగా విజిటర్స్ లాంజిలో మెటల్ గ్రిల్ కవతల నిలబడివున్న జనంలో అతని కళ్ళకు స్పష్టంగా కనిపించింది ఉమ. దూరం నుంచే అరక్షణంపాటు ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. ఆనంద్ చెయ్యి వూపాడు. దానికి సమాధానంగా మెటల్ గ్రిల్ అవతల్నుంచి ఆమె కూడా చెయ్యి వూపింది.

అంతే, ఆ తర్వాత ఆనంద్ కాళ్ళు ఒక్క క్షణం కూడా అక్కడ నిలబడలేకపోయాయి సాధ్యమైనంత త్వరగా రొటీన్ చెకప్ నుంచి బయటపడి వెయిటింగ్ హాల్లో కొచ్చాడు.

ఎదురుగా ఉమ. ఎప్పట్లాగే మంచులో తడిసిన గులాబీ పువ్వులా అందంగా స్వచ్ఛంగా నిలబడి వుంది. అయితే ఎప్పుడూ కనిపించినట్టు ఆమె నుదుట బొట్టుగానీ చేతులకు గాజులు కానీ ఈసారి కనిపించకపోవడం అతని హృదయాన్ని గాయపర్చింది. అయితే ఆ కలవరపాటు పైకి కనిపించనివ్వకుండా వేగంగా ఆమెను చేరుకున్నాడు.

''హాయ్ ఉమా!'' ఎంత మామూలుగా అందామనుకున్నా అప్రయత్నంగానే గొంతు వణికింది.

ఆమె పెదవులు అస్పష్టంగా కదిలాయ్.

''హాయ్.''

ఒక్క క్షణం అతనామె చెయ్యి ఆప్యాయంగా నొక్కి వదిలాడు.

''బావున్నావా ఉమా?''

ఆమె బావున్నానన్నట్టు తలూపింది.

ఆ తర్వాత ఏం మాట్లాడాలో తెలీక తనకు నోరు పెగల్లేదు. అకస్మాత్తుగా మూగవాడై పోయిన అనుభూతి కలిగింది. తమ మధ్య ఏర్పడిన మౌనాన్ని చివరికి ఆమే ఛేదిస్తూ, ''పద, కార్లో మాట్లాడుకుందాం'', అంది.

కార్లో కూడా చాలాసేపు మౌనమే రాజ్యమేలింది. చివరికి ఎంతోసేపట్నుంచి గుండెలో చిక్కుబడి కొట్టుకులాడుతున్న ప్రశ్న బయటికెలాగో రానేవచ్చింది.

''ఎలా జరిగింది ఉమా?''

ఎఫీషియంటుగా స్టీరింగ్ కంట్రోల్ చేస్తున్న ఆమె ఓసారి కళ్ళు తిప్పి అతనివైపు చూసింది.

''హార్ట్ అటాక్ అన్నారు డాక్టర్లు'', అంది క్లుప్తంగా.

ఆనంద్ అలసటగా కుడిచేతి వేళ్ళు తన జుట్టులోకి పోనిచ్చాడు.

''ఓ గాడ్! అంత చిన్న వయసులో...!''

అంతకు మించి ఏమనలేకపోయాడు.

''చిన్న వయసైనా ఆయన అలా పోవడమే మంచిదైంది'', నిర్లిప్తంగా అందామె.

ఆనంద్ మాట్లాడలేదు. ఉమ చెప్పేది నిజమే. ప్రసాద్ తన అవిటితనంతో ఏమాత్రం రాజీపడలేకపోయాడు. శేషజీవితమంతా ఓ చక్రాల కుర్చీకి అంకితమైపోలేక క్షణ క్షణం వ్యథతో కుమిలిపోయాడు. ఆ యాతనంతా తనకు రాసే ఉత్తరాల్లో వ్యక్తపరిచేవాడు. ఆ ఉత్తరాలు చదివినప్పుడల్లా అతన్ని ఓదార్చడం కోసం అమెరికా నుంచి పరిగెత్తుకురావాలని— పించేది. అయితే ప్రసాద్‌ని ఈ లోకంలో ఎవరూ ఓదార్చలేరని తెలుసు. ఎవరైనా ఓదార్చగలిగే బాధ కాదతనిది. అతని స్థానంలో మరొకరుంటే బహుశా సహించగలిగి వుండేవారేమో! అయితే ప్రసాద్ గురించి చిన్నప్పట్నుంచీ తనకు బాగా తెలుసు. చాలా సెన్సిటివ్. ఉమ చెప్పినట్టు ఆ భయంకర మైన బాధ భరిస్తూ జీవితాన్ని బరువుగా ఈడ్చేకంటే అతనలా అర్ధాంతరంగా పోవడమే మంచిదైందేమో!

ప్రసాద్ పోయాడన్న వార్త తెలిసిన వెంటనే అరక్షణం కూడా అమెరికాలో వుండకుండా వచ్చేశాడు. అయితే ఇక్కడి కొచ్చింతర్వాత బొట్టూ కాటుక లేకుండా ఉమని చూడాల్సిరావడం అర

తకంటే పెద్ద షాకిచ్చింది. ప్రసాద్ పోయాడని తెలిశాక కూడా ఉమని ఆ రూపంలో చూడాల్సి వస్తుందని అనుకోలేదు. అసలా మాట ఎందుకో తన మనసుకు తట్టనేలేదు!

ఆనంద్‌కు తను తొలిసారిగా ఉమని చూసిన క్షణం జ్ఞాపకం వచ్చింది.

"ఎలా వుందోయ్ నా సెలెక్షన్?" పెళ్ళయాక తొలిసారిగా భార్యని పరిచయం చేస్తూ అన్నాడు ప్రసాద్.

"వూర్కోండి. మీరు సెలెక్ట్ చేసుకోవడానికి నేను వస్తువుననుకుంటున్నారా?" బుంగమూతి పెట్టుకుంటూ అంది ఉమ.

ఆ మాటకు ఆనంద్ బిగ్గరగా నవ్వేశాడు.

"ఒరే బడుద్ధాయ్, ఉమాకు ఉన్నన్ని తెలివితేటలు కూడా నీకు లేవు. మొత్తానికి నీకు సరైన జోడీ దొరికింది. అదృష్టవంతుడివేలే పో" అన్నాడు.

"అవునవును, అదృష్టవంతుడ్నే మరి. ఉమాని నేను మొదట చూడబట్టి సరిపోయింది. లేదంటే నువ్వు చూసి ప్రేమించేసుండేవాడివి. ఆ మాట నీ మొహం మీదే కనిపిస్తోంది."

ప్రసాద్ ఆ మాట ఎందుకన్నాడో తెలీదు. విధిలిఖితం అంటారే, బహుశా అదేనేమో!

ఆర్రోజున పెళ్ళికూతురి రూపంలో చూసిన ఉమాకూ ఈ రోజున చూస్తున్న ఉమాకూ ఎంత తేడా!

ఆ రోజున ప్రసాద్ అన్నమాట ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. అప్పుడు వాళ్ళిద్దరితో పాటు హైదరాబాదులో గడిపిన ఆ మూడు నెలలూ తన జీవితంలో మరపురానివి. ఆ మూడు నెలలూ మూడు రోజుల్లా గడిచిపోయాయి. ఆ మూడు నెలల్లో ఉమాతో తనకు చాలా చనువేర్పడింది. ఆమె కూడా బహువచనంలో తనని మన్నన చేయడం మానేసి స్నేహపూర్వకంగా 'నువ్వు' అని పిలవనారంభించింది.

ఆ తర్వాత వాళ్ళిద్దరూ అమెరికా వచ్చారు. తనతోపాటే వున్నారు— రెండు నెలలు. ఆ రెండు నెలలు కూడా తన జీవితంలో మరపురాని మధురానుభూతి మిగిల్చాయి.

అయితే, ఆ వెంటనే విషాదం పొంచివుందని ఏ ఒక్కరూ వూహించలేదు. అమెరికా నుంచి వాళ్ళు తిరిగి వెళ్ళిన పదిరోజులకే టెలిగ్రాం వచ్చింది కారు ప్రమాదంలో ప్రసాద్ అవిటివాడయ్యాడని. వెన్నెముక దెబ్బతినడం వల్ల కాళ్ళు రెండూ చచ్చుబడిపోయాయి. అంతేకాదు, సంసార జీవితానికి కూడా అతను పనికిరాకుండా పోయాడు.

ఉమ తనని భుజంపట్టి కుదపడంతో ఉలిక్కిపడి మళ్ళీ ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు ఆనంద్.

"ఓ, అప్పుడే ఇల్లొచ్చేసిందా! అయాంసారీ, ఏవో ఆలోచనల్లో పడిపోయాను," అంటూ భారంగా కారు దిగాడతను.

★ ★ ★

రాత్రి పదకొండు గంటలు కావస్తోంది.

ప్రసాద్ వాళ్ళ బంగళా వెనకున్న అందమైన గులాబీ తోటలో సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తూ పచార్లు చేస్తున్నాడు ఆనంద్. ఇక్కడే, ఈ గులాబి తోటలోనే తన జీవితం అనుకోని మలుపు తిరిగింది.

అప్పుడు కూడా ఇలాగే బహుశా రాత్రి పదకొండై వుండవచ్చు. ప్రసాద్‌కు యాక్సిడెంటు జరిగాక అది రెండోసారి తను వాళ్ళని చూడ్డానికి అమెరికా నుంచి రావడం. యాక్సిడెంటు జరిగాక ప్రసాద్ మనిషే మారిపోయాడు. తన గదిలోంచి బయటికి రావడం కూడా పూర్తిగా మానేశాడు. అవిటివాడైనంత మాత్రాన మనిషి అంతగా జీవితం మీద ఆశ పోగొట్టుకోగూడదని అతనికెంతో నచ్చజెప్పడానికి ప్రయత్నించాడు తను. లాభం లేకపోయింది. ఆ విషయం గురించే ఆలోచిస్తూ తను ఇక్కడే అప్పుడు కూడా ఇలాగే పచార్లు చేస్తున్నాడు.

ఉన్నట్టుండి తన వెనకాలే ఎవరో వచ్చి నిలబడ్డ అనుభూతి కలిగింది. గిరుక్కున వెనక్కి తిరిగి చూశాడు.

ఉమ!

"అదేమిటలా చూస్తున్నావ్? ఈ వేళప్పుడు నేను ఇక్కడికెందుకొచ్చాననా?" అందామె.

"అది కాదు! ప్రసాద్...." అంటూ అర్థోక్తిలోనే ఆగిపోయాడు తను.

"నిద్రపోతున్నారు. ఈ మధ్య చాలా నిద్రమాత్రలు వాడుతున్నారు. అవి కూడా పనిచేయడం లేదు. ఏరోజుకారోజు డోసు పెంచుకుంటూనే పోతున్నారు," అని నిట్టూరుస్తూ గులాబి మొక్కల మధ్య ఒత్తుగా పెరిగిన గడ్డి మీద కూర్చుంది. "కూర్చో. కొన్నాళ్ళు పోతే నాకూ నిద్రమాత్రలు అవసరమయ్యేలా వున్నాయి," అంది.


తనామె ఎదురుగా కూర్చున్నాడు.

వేసవి కాలం కావడం మూలంగా పగలంతా



తీవ్రమైన ఎండకాసి రాత్రి చల్లబడింది. తోటలో గాలి హాయిగా వీస్తోంది. ఆకాశంలో చందమామ ప్రకాశవంతంగా వెలుగుతున్నాడు. నక్షత్రాలు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి. అంతవరకూ టెన్షన్‌తో నిండిపోయిన తన మనసుకి ఉమా రావడంతో కొంత వూరట కలిగి రాత్రిపూట చల్లని గాలి అప్పుడప్పుడే అనుభవించగలుగుతున్నాడు.

"సీజన్ కాదు కదా, అందుకే ఇంకా గులాబీ పూలు పూయలేదు," అన్నాడు ఏదో ఒకటి మాట్లాడాలి గనక.



ఉమ శుష్క దరహాసం చేసింది.

"అవి పూచి మాత్రం ఎవర్ని ఉద్ధరిస్తాయి గనుక," అంది.

"అలా నిరాశగా మాట్లాడొద్దు ఉమా! నాకెలాగో వుంటుంది," అని చెప్పాలనుకున్నాడు. చెప్పలేకపోయాడు.

ఆమె వున్న పరిస్థితిలో గులాబిపూల ప్రస్తావన తెచ్చినందుకు తనని తానే నిందించుకున్నాడు.

కొద్ది క్షణాల నిశ్శబ్దం తర్వాత తిరిగి ఆమే అంది.

"నీకో విషయం తెలుసా ఆనంద్? మా ఇద్దరి పడక గదులు ఇప్పుడు వేరైపోయాయి."

"ఎందుకు?" అప్రతిభుడైపోతూ అడిగాడు తను.

"నేను తన పక్కనుండడం ఆయన సహించలేకపోతున్నాడు. తనకెంత దగ్గర కావాలని ప్రయత్నించినా నన్ను దూరంగా వుంచడానికే చూస్తున్నాడు. నేను దగ్గరగా వుంటే ఆయన అశక్తతని క్షణక్షణం గుర్తుచేసిందాన్నే అవుతానని అర్థమైంది. అప్పట్నుంచీ నా అంతట నేనే ఆయనకు దూరంగా వుంటున్నాను. మా ఇద్దరి మధ్యా అగాధం ఏర్పడింది ఆనంద్. అది ఎన్నటికీ పూడిపోని అగాధం. రోజు రోజుకీ ఆ అగాధం పెరుగుతోందే తప్ప తరగడంలేదు."

తనేదో చెప్పబోయాడు. ఆమె చెప్ప నివ్వకుండా మళ్ళీ అందుకుంది.

"నువ్వేం చెప్పబోతున్నావో నాకు తెలుసు. ఆయనకు నచ్చచెబుతానంటావ్. అది నీకు సాధ్యం కాదని ఈ రోజుతో నువ్వు తెలుసుకునే వుంటావ్. తన అంగవైకల్యం ఆయన అణువణువునా కుంగదీసింది. లాభం లేదు ఆనంద్, ఇక ఎవరేం చెప్పినా లాభంలేదు."

తను మాట్లాడలేకపోయాడు. ఆమె గొంతులో ఏమాత్రం దుఃఖం ధ్వనించినా ఏదో ఒకటి మాట్లాడగలిగి వుండేవాడు. అయితే ఆమె గొంతులో దుఃఖానికి బదులు పరిస్థితులకు అలవాటు పడిపోయినట్టుగా ఒకవిధమైన నిర్లిప్తత ధ్వనించడంతో మాట పెగల్లేదు.

"ఒంటరినైపోయాను ఆనంద్. ఈ ఏడాదిగా జీవితంలో చాలా ఒంటరినైపోయాను. ఈ ఒంటరి తనాన్ని భరించే శక్తి నాలో లేదు," అదే నిర్లిప్తతతో అంది.

"నువ్వు కొన్నాళ్ళు మీ పుట్టింటికి ఎందుకు వెళ్ళవు ఉమా?"

ఆమె నిస్సారంగా నవ్వింది.

"అక్కడికి వెళ్తే ఈ ఒంటరితనం పోతుందనుకుంటున్నావా ఆనంద్? భర్త వుండీ లేని విధవరాలిగా అక్కడ వాళ్ళందరూ నన్ను చూస్తారు. అది ఇంకా భరించలేను," అకస్మాత్తుగా ఆమె గొంతు మొదటిసారి వణికింది. "నాకు తోడు కావాలి ఆనంద్. నాక్కావల్సింది సానుభూతి వాక్యాలు పలికేవారి తోడు కాదు. మనిషిగా నా వ్యథ అర్థం చేసుకున్న వారితోడు," అంటూ ఒక్కసారిగా పసిపిల్లలా ఏడ్చేస్తూ ఆమె అతని వళ్ళో వాలిపోయింది.

ఆనంద్ అచేతనుడయ్యాడు. ఏం చెయ్యాలో తెలియని విచిత్రమైన మానసిక పరిస్థితిలో చిక్కుకుపోయి కదల్లేక మెదల్లేక ఆమె వైపు వెర్రివాడిలా అలా చూస్తుండిపోయాడు.

ఉమ వెక్కి వెక్కి ఏడుస్తోంది.

చివరికెలాగైతేనేం ధైర్యం కూడదీసుకుని ఆమెను రెండు భుజాలు పట్టి పైకి లేవనెత్తాడు.

"ఉమా! ఏమిటిది? ఇలా ఏడుస్తారా ఎవరైనా?" అన్నాడు అనునయంగా.

ఆమె లతలా అతన్ని అల్లుకుపోయింది.

"చెప్పు ఆనంద్. నాకు నువ్వు తోడుగా వుంటావు కదూ? ఈ నరకంలో నన్ను మళ్ళీ ఒంటరిగా వదిలేసి వెళ్ళవు కదూ?" అంది అతని గుండెల్లో మొహం దాచేసుకుంటూ.

"వెళ్ళను, సరేనా?" అన్నాడామె వీపు నిమురుతూ.

ఆమె చప్పున తలపైకెత్తి అతనికేసి నమ్మశక్యం కానట్టుగా చూసింది.

"నిజంగా?"

"నిజంగా."

ఆ క్షణంలో ఆమె మొహంలో కనిపించిన విచిత్రమైన భావం తన జీవితంలో మర్చిపోలేదు.

"ఓహ్, ఆనంద్! థ్యాంక్యూ! థాంక్యూ వెరీమచ్," అంటూ అతని మొహాన్ని ముద్దు

లతో ముంచెత్తనారంభించింది.

ఆ ఉధృతానికి తట్టుకోలేక ఆనంద్ కొద్ది క్షణాలు వుక్కిరిబిక్కిరయ్యాడు.

ప్రతి మనిషికి తన జీవితాన్ని శాసించే ఘడియ ఒకటి తప్పకుండా వస్తుంది. అది అలాంటి ఘడియ. ఆ క్షణంలో ఓ ఉధృతమైన తరంగమేదో తనని ముంచెత్తుతున్న అనుభూతి కలిగింది. తానెవరో మర్చిపోయాడు. ఆమె ఎవరో మర్చిపోయాడు. తామున్న పరిస్థితులేమిటో కూడా మర్చిపోయాడు. అతనికి గుర్తున్నదొకటే. ఆమే ప్రకృతి. తను పురుషుడు. అంతకు మించి అతనికేమీ గుర్తులేదు.

ఒక్కసారిగా సుడిగాలిలా ఆమెను చుట్టుకుపోయాడు. ఆమె ఇచ్చిన ముద్దులకు సమాధానంగా ఆమె శరీరమంతా ఇష్టం వచ్చినట్టు ముద్దుల వర్షం కురిపించాడు. ఆమె కళ్ళు, పెదవులు, బుగ్గలు, మెడ, నడుము, పాదాలు అన్నీ అతని ముద్దుల్లో తడిసిపోయాయి. ముద్దు ముద్దుకీ మెలికలు తిరిగిపోతూ ఆమె క్రమంగా నేలమీద తివాచీలా పరుచుకున్న గడ్డి మీద వాలిపోయింది.

అతను వేడి బుసలు కొడుతూ కట్ట తెగిన వాగులా ఆమెను ఆక్రమించుకున్నాడు. ఆమె పైట ముందే ఓ పక్కకు పడిపోయింది. జాకెట్లోంచి వక్షోజాలు ఉత్తుంగ తరంగాల్లా ఒక్కుమ్మడిగా పైకుబికాయి. హుక్సు తీసేంత సహనంలేక పళ్ళతో బలంగా పట్టి లాగేశాడు. ఫట్ ఫట్ మంటూ తెగిపోయాయవి. లోపల బ్రాసరీ స్ట్రాప్ గతి కూడా అంతే అయ్యింది. పచ్చగా బంగారు కలశాల్లో వున్న ఆమె పాలిండ్లని చూస్తూనే మరింత వెర్రెక్కిపోయాడు.

చీర ముందుగానే సగం జారిపోయింది. మిగతా సగాన్ని అసహనంగా లాగిపారేశాడు. లంగా బొందు ఫట్‌మంటూ తెంపేశాడు. ఆమె ఇప్పుడు పూర్తి నగ్నంగా అతని బాహువుల్లో నలిగిపోతోంది.

అతను గబగబా తన వంటిమీద దుస్తులు కూడా తీసేసుకుని మళ్ళీ ఆతృతగా ఆమెను ఆక్రమించుకున్నాడు.

ఆమె తనకు తెలియకుండానే అతనికి సహకరించింది. ఎక్కడో తనకు తెలియని లోకాల్లోకి అతను ప్రవేశించాడు.

★ ★ ★

భుజం మీద ఎవరిదో చెయ్యి పడ్డంతో అతను గతంలోంచి తేరుకుంటూ నెమ్మదిగా వెనక్కి తిరిగి చూశాడు.

రిషికపూర్‌కి ఓ విచిత్రమైన అలవాటుంది. మిత్రులెవరితోనైనా భోజనానికి హోటల్‌కి వెళితే అంతా జాగ్రత్తగా పరిశీలించి ఎప్పుడూ తినని, ఎవ్వరూ వినని పదార్థాలు చెపుతాడు. తీరా అవి వచ్చిన తరువాత వాటిని చూసి ఆశ్చర్యపడతాడు. ఫోర్క్‌తోను స్పూన్

తినడు

తోనూ కెలికి వదిలేసి డబ్బులు వేస్ట్ చేస్తాడు. అతని మిత్రులంతా ఈ చర్యకు బాధపడితే అతని భార్య మాత్రం తన భర్త లావుకాడుగదా అని ఆనందిస్తోందట.

ఎదురుగా ఉమ నిలబడి వుంది. ఆమె కళ్ళు తన మొహంలో ఏదో వెతుకుతున్నట్టుగా చూస్తున్నాయి.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?" అడిగింది.

"ఏం లేదు, ఆరోజున ప్రసాద్ చెప్పిన మాట ఎంత నిజమైందో వూహించుకుంటేనే ఆశ్చర్యంగా వుంది."

"ఏమాట?"

"తనకంటే ముందు నిన్ను నేను చూసివుంటే నేనే ప్రేమించేవాడినని తనే అభిప్రాయంతో చెప్పాడో నాకు తెలీదు. ఈ రోజున ప్రసాద్ లేడు. వాడి మాటే మిగిలింది. నిజం చెప్పనా ఉమా? నిన్ను చూసిన క్షణం నుంచే నేను ప్రేమించడం మొదలు పెట్టాను. అయితే అప్రయత్నంగా అది ఆరోజునగానీ బయటపడలేదు—సరిగ్గా ఇదే చోట."

ఆమె మరికాస్త అతనికి దగ్గరగా జరిగి భుజం మీద తలవాల్చింది.

"ఆనంద్, నువ్వు రావడంతో నా మనసుకు ఇప్పుడెంత ప్రశాంతంగా వుందో తెలుసా? ప్రసాద్ పోవడం వల్ల నేనిప్పుడు కొత్తగా పోగొట్టుకున్నదేం లేదు. యాక్సిడెంటు జరిగిన రోజునే అతన్ని నేను పోగొట్టుకున్నాను. ఈ మూడేళ్ళుగా నేనిక్కడెంత నరకయాతన అనుభవించానో తలచుకుంటేనే గుండె జలదరిస్తోంది. అదంతా ఇప్పుడో పెద్ద పీడకల అనిపిస్తోంది," అంది.

"అవును, పీడకలలాగే ఆ గతాన్ని మనం మర్చిపోదాం. కానీ, నువ్వు నాకో ప్రామిస్ చెయ్యాలి."

ఆమె తలపైకెత్తి అతనికేసి ప్రశ్నార్థకంగా చూసింది.

"నువ్వు బొట్టూ కాటుక మళ్ళీ పెట్టుకుంటానని మాటివ్వు. మనం క్రీస్తుశకం ఇరవయ్యో శతాబ్దంలో వుంటున్నాం, క్రీస్తుపూర్వం ఇరవయ్యో శతాబ్దంలో కాదు," అన్నాడతను.



"అయితే ఆ బొట్టూ కాటుక నువ్వు నాకు శాశ్వతం చేస్తావా ఆనంద్?"

"తప్పకుండా."

ఉమ కళ్ళు తళుక్కున మెరిశాయి.


"అయితే ఇప్పుడే వస్తాను," అంటూ ఆమె లేడిపిల్లలా అక్కడ్నించి పరుగుతీసింది.

ఆ వెనకే అతనామెకు అనుసరించాడు.

అతనింకా గుమ్మంలో వుండగానే ఆమె మళ్ళీ పరిగెత్తుకుంటూ అతనికి ఎదురొచ్చింది. ఆనంద్ గుండెల్లో గుడిగంటలు మ్రోగాయి. ఈసారి ఆమె మొహం బోసిగా లేదు. బొట్టూ కాటుకల్తో కళకళలాడుతోంది.

అతను సంతోషం పట్టలేక అమాంతం ఆమెను గుమ్మందగ్గరే కౌగిలించేసుకున్నాడు. ఎలా వున్నదలాగే ఆమెను రెండు చేతుల్లో ఎత్తేసుకుని పడగ్గదిలోకి తీసుకెళ్ళాడు. లోనికి వెళ్తూనే ఆమెను ఫోంబెడ్ మీద పడేశాడు. తర్వాత ఆమె బాహువుల్లో ఒదిగిపోయాడు. ఇద్దరి పెదవులు కలుసుకున్నాయి.

ఆమె గుండెల మీద నుంచి పైట ఓ పక్కకు తోసేసి జాకెట్టు హుక్స్ ఒక్కొక్కటిగా తొలగించాడు. రెండేళ్ళ క్రితం తొలిసారిగా ఆమెతో సమాగమం ఒక విధమైన స్పృహలేనితనంలో ఏం జరిగిందో కూడా స్పష్టంగా అర్థంకాని స్థితిలో ముగిసిపోయింది. ఇప్పుడలా కాదు. పూర్తి స్పృహలో వుండి ఆమెలోని అందాలన్నీ ఒక్కొక్కటిగా ఆస్వాదిస్తున్నాడు. బ్రాలోంచి సంగం పైకుబికిన స్తనాల మధ్య లోయలో మృదువుగా ముద్దాడి బాహుమూలాల్లో ముంచించాడు.



జాకీ ష్రాఫ్ ఈ మధ్యన విపరీతంగా బిజీగ్గా వున్నాడట. సినిమాల వల్ల కాదు. వివిధ కార్యక్రమాలవల్ల. స్కూలుకెళ్ళే పిల్లల్లో బూట్లు కొనుక్కోలేని వారికి బూట్లు కొని పెడుతున్నాడు. ఈ మధ్య నిరుద్యోగి అయిన ఓ యువకుడు చేత చిన్న 'జ్యూస్ స్టాల్' పెట్టుకునేందుకు

## జాకీ విశాల హృదయం

సహాయం చేశాడు కూడా. ఈ లెక్కన జాకీ కాల్షీట్స్ చూసే సెక్రెటరీకి పనెక్కువయ్యింది. సహాయ కార్యక్రమాలను ఇంకో సెక్రెటరీని పెట్టుకోవలసిన అవసరం ఏర్పడుతోందట.

---

బ్రా తొలగిస్తూనే బయటపడిన నల్లని వలయాల మీద పెదవులతో సున్నితంగా రాపాడించాడు. స్తనాగ్రాలు పంటివివర లేతగా కొరికాడు. అర చేతుల్తో వాటిని అపురూపంగా నిమిరాడు.

అతని చేతులు ఆ ఎత్తైన కొండ శిఖరాల మీద నుంచి నెమ్మదిగా కిందికి పాకి ఆమె చీరకుచ్చెళ్ళుపట్టి లాగేశాయి. తర్వాత నిదానంగా ఆమె పెట్టీకోట్ స్ట్రాప్ తొలగించాయి. ఆమె దుస్తులన్నీ మంచం పక్కన నేలమీద కుప్పగా పడిపోయాయి. ఆమె వేతివేళ్ళు అతని షర్టు గుండీలు ఒక్కొక్కటే విప్పనారంభించాయి. కాసేపట్లోనే ఆమె దుస్తుల పక్కనే అతని దుస్తులు కూడా కుప్పగా వచ్చి పడిపోయాయి.

ఆనంద్ ఆమె స్తనాగ్రాల మీద నుంచి పెదవులు కిందికి జరుపుకుంటూ వెళ్ళి ఆమె నాభిని [illegible].

×××××××

"చాలు ఆనంద్. ఈ ఆనందం భరించలేను. ప్లీజ్, ఈ తాపం నుంచి నన్ను కాపాడు," వేతివేళ్ళు అతని తలవెంట్రుకల్లోకి పోనిచ్చి అతన్ని బలంగా తనవైపు లాక్కుంటూ కలవరించింది. అతనలాగే పైకొచ్చి సాంతం ఆమె మీద పాకిపోయాడు. వెంటనే ఆమె దేహం గులాబీలా విరిసి తేనెటీగలాంటి అతనికి స్వాగతం పలికింది. అతనీసారి పూర్తిగా ఆమెను ఆక్రమించుకున్నాడు. తేనెటీగ గులాబీలోని మకరందాన్ని ఆస్వాదించనారంభించింది. అతన్లో నెమ్మదిగా కదలిక వచ్చి కదలనారంభించాడు.

మొదట స్తంభించి పోయినట్టుగా అనిపించిన కాలం క్రమంగా ఉధృతమైన వేగాన్ని పుంజుకుంది. నిమిషాలు క్షణాల్లా దొర్లిపోయాయి. ఆ ఇద్దరి నగ్న శరీరాలు చెమటలో స్నానం చేసినట్టు తడిసిపోయాయి. కలవరింతల మధ్య ఆమె బిగురుటాకులా కంపించిపోతూ అతన్ని మరింత గాఢంగా హత్తుకుపోయింది. ఆ తర్వాత అతని మెడచుట్టూ బిగుసుకున్న ఆమె చేతులు క్రమంగా వాటంతటవే సడలిపోయి పక్కలకు వాలి

రేయి తెలతెలవారవస్తుండగా అతనికి నిద్ర మెలకువొచ్చింది. గదిలో లైటింకా వెలుగుతూనే వుంది. పక్కకు తిరిగి చూశాడు. ఉమ అవతలివైపు తిరిగి ప్రశాంతంగా నిద్రపోతోంది. ఓ చెయ్యి మొహం మీదుంచుకుంది.

అక్కడ్నించి బాత్‌రూం వైపు వెళ్ళబోతున్న అతని దృష్టిని ఎందుకో దూరంగా టీపాయ్ మీదున్న ఓ వస్తువు ఆకర్షించింది. అప్రయత్నంగానే ఆవైపు నడిచి ఆ వస్తువుని చేతుల్లోకి తీసుకున్నాడు.

అది ఉమా డైరీ. సభ్యత కాదనుకుంటూనే ఓసారి అందులోని పేజీలన్నీ సర్రున తిరగేశాడు. గుర్తుకోసం పెట్టుకున్న దారం మూలంగా

క్రితం తేదీకి ఆ డైరీ దానంతటదే తెరుచుకుంది.

'ఆనంద్ వచ్చాడు. అతనికి మనసులోని మాట చెప్పేయాలి. లేకుంటే నేను జీవించలేను'— అదీ ఆ డైరీలోని చివరి వాక్యం. అక్షరాలు గుండ్రంగా చూడముచ్చటగా వున్నాయి.

ఆ వాక్యాలు చూస్తూనే అతనికి ఆసక్తి కలిగింది.

ఉమ ఇంకా తన గూర్చి ఎక్కడైనా రాసిందా?

అతని వేతివేళ్ళు అప్రయత్నంగా పేజీలు తిరగేయ నారంభించాయి.

'ఆనంద్‌తో నా తొలి సమాగమం గుర్తుకు తెచ్చుకుంటేనే మనసు పులకరిస్తోంది. అతను పాపభీతితో బాధపడ్డాడు. ఎంతైనా ప్రసాద్ అతని ప్రాణస్నేహితుడు. కానీ, ప్రసాద్‌కూ నాకూ మధ్య భార్యాభర్తల అనుబంధం తెగిపోయి మూడేళ్ళయింది. వివాహమంటే మనిషిని ఒంటరితనం నుంచి కాపాడే వ్యవస్థ అని నా నమ్మకం. నేను చేసుకున్న వివాహం ఆ గుణమే కోల్పోయినప్పుడు నేను ఆనంద్‌తోడు కోరుకోవడంలో తప్పేమిటి?' అని రాసిందో చోట.

అతనలాగే ఒక్కో పేజీ చదువుకుంటూ పోతున్నాడు. అకస్మాత్తుగా అతని చూపులు ఒక చోట ఆగిపోయాయి. ఏదో అనుమానం వచ్చి గబగబా పేజీలు ఇంకా తిరగేశాడు.

అది **ప్రసాద్** చనిపోవడానికి ముందురోజు ఎంట్రీ. అది చదువుతుండగానే అతని మొహం క్రమంగా మారిపోయింది. నుదుట చెమటలు పట్టేసి చేతులు నెమ్మదిగా వణకనారంభించాయి.

తన వెనకే సుతిమెత్తని అడుగుల చప్పుడు వినిపించడంతో గిరుక్కున వెనక్కి తిరిగి చూశాడు.

ఉమ నెమ్మదిగా వచ్చి అతని ముందు నిలబడింది. ఆమె దేహం ఇంకా నగ్నంగానే వుంది. అయితే ఆనంద్ ఇప్పుడు ఆమెలోని అందాలు చూడ్డం లేదు. నమ్మశక్యం కానట్టు ఆమె కళ్ళలోకి చూస్తున్నాడు. ఆమె మొహం భావరహితంగా వుంది.

"ఎందుకలా చూస్తావు ఆనంద్? అవును, నువ్వు చదివింది నిజమే."

"అంటే..., అంటే నువ్వు..."

ఆమె చప్పున అతని మొహం చేతుల్లోకి తీసుకుని పెదవుల మీద ముద్దు పెట్టుకుంది. ఆమె కళ్ళు హఠాత్తుగా ఒక విధమైన ఉన్మాదంతో మెరవనారంభించాయి.

"నాకు నువ్వు కావాలి ఆనంద్. అందుకే ప్రసాద్‌కు విషమిచ్చాను— ఆర్సెనిక్. డాక్టర్ గుండెపోటనుకున్నాడు. ఆ తర్వాత... ఆ తర్వాత, ప్రసాద్ నిద్రపోయాడు— శాశ్వతంగా! అరె, ఎందుకలా అయిపోతున్నావు ఆనంద్? ఇటు చూడు, నేనిప్పుడు పూర్తిగా నీదాన్ని! రా ఆనంద్, రా! నన్ను నీ స్వంతం చేసుకో! ఆనంద్ ... ఆనంద్...!!!!"

●